# పత్రికా ప్రకటన

**Rc.No.163/SLPRB/Rect.1/2022** **తేదీ: 16-02-2023**

SCT SI (సివిల్) (పురుషులు/మహిళలు), SCT SI (APSP) (పురుషులు) పోస్టులకు రిక్రూట్ మెంట్ నోటిఫికేషన్ Rc.No. 163/SLPRB/Rect.1/2022, Dtd: 28-11-2022 జారీ చేయడం జరిగింది.

పైన పేర్కొన్న పోస్టులకు ప్రిలిమినరీ రాత పరీక్ష 19-02-2023 (ఆదివారం): మొదటి పేపర్ ఉదయం 10.00 గంటల నుండి మధ్యాహ్నం 01.00 గంట వరకు జరుగును మరియు రెండవ పేపర్ మధ్యాహ్నం 02.30 గంటల నుండి సాయంత్రం 05.30 గంటల వరకు వివిధ ప్రదేశాలలో జరుగుతుంది.

అభ్యర్థులు దయచేసి క్రింది సూచనలను జాగ్రత్తగా గమనించగలరు.

(i) అభ్యర్థులు ఒకరోజు ముందుగానే పరీక్ష కేంద్రాన్ని సందర్శించాలి.

(ii) అభ్యర్థులను మొదటి పేపర్ కు ఉదయం 09.00 గంటల నుండి మరియు రెండవ పేపర్ కు మధ్యాహ్నం 01.30 గంటల నుండి పరీక్ష హాలులోకి అనుమతిస్తారు.

(iii) అభ్యర్థులు మొదటి పేపర్ కు ఉదయం 10.00 గంటల తర్వాత మరియు రెండవ పేపర్ కు మధ్యాహ్నం 02.30 గంటల తర్వాత ఒక్క నిమిషం ఆలస్యమైనా పరీక్ష హాలులోకి అనుమతించరు.

(iv) మొబైల్/సెల్యులార్ ఫోన్, టాబ్లెట్/ల్యాప్ టాప్, పెన్ డ్రైవ్, బ్లూటూత్ పరికరాలు, స్మార్ట్ వాచ్, కాలిక్యులేటర్, లాగ్ టేబుల్, వాలెట్, పర్సు, నోట్స్, చార్ట్ లు ఏ రకమైన పేపర్లు లేదా రికార్డింగ్ పరికరాలు వంటి ఎలక్ట్రానిక్ పరికరాలను పరీక్ష కేంద్రం లోనికి అనుమతించరు. వాటిని కేంద్రాల వద్దకు తీసుకొని రావద్దు అని సూచన. వాటిని బద్ర పరుచుకోవడానికి ఎటువంటి అదనపు ఏర్పాట్లు ఉండవు అని గమనించగలరు.

(v) అభ్యర్థులు గుర్తింపుగా ఆధార్ కార్డ్ లేదా పాన్ కార్డ్, డ్రైవింగ్ లైసెన్స్, ఓటర్ కార్డ్, రేషన్ కార్డ్ వంటి ఏదైనా ఇతర ఒరిజినల్ ఫోటో గుర్తింపు కార్డును తీసుకురావాలి.

(vi) పరీక్ష రాయడానికి అభ్యర్థులు తమ హాల్ టికెట్ మరియు బ్లాక్/బ్లూ బాల్ పాయింట్ పెన్ తెచ్చుకొనవలెను.

16/02/2023

చైర్మన్,
స్టేట్ లెవెల్ పోలీస్ రిక్రూట్ మెంట్ బోర్డు,
ఆంధ్ర ప్రదేశ్, మంగళగిరి.

Scanned with OKEN Scanner